క్లుప్తంగా...

భక్తిశ్రద్ధలతో కావడి యాత్ర



కావడి యాత్రలో కార్వాన్ బీఆర్ఎస్ అభ్యర్థి మిత్రకృష్ణ

జియాగూడ: శ్రావణమాసంలో ఉత్తరభారతీయులు ఎంతో భక్తిశ్రద్ధలతో కావడి యాత్ర నిర్వహించి ఆలయాల్లో పూజలు నిర్వహించడం జరుగుతుందని కార్వాన్ బీఆర్ఎస్ అభ్యర్థి మిత్ర కృష్ణ అన్నారు. సోమవారం పురానాపూల్, కార్వాన్, లంగర్‌హౌస్ మీదుగా కొనసాగిన కావడి యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తరభారతీయులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు రాజు వస్తాద్, చిరురాజ్, అభిషేక్, టి.నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సిటీ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థుల జయకేతనం



ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ ఆచార్య బాలభాస్కర్

చార్మినార్: సిటీ కళాశాల విద్యార్థులు ఆరుగురు సీఆర్‌పీఎఫ్ ఆర్మీకి ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాలభాస్కర్ తెలిపారు. కళాశాల ఎన్‌సీసీ విభాగం జూనియర్ అండర్ ఆఫీసర్లుగా, సార్జెంట్లుగా ర్యాంకులు పొందిన ఎస్.మనోజ్ కుమార్, గందారం ప్రవీణ్ కల్యాణ్, కె.సంపత్ కుమార్, సంజనా తివారీ, జి.వంశీ, కుర్రబోయిన తేజసాయి ఆర్మీలో ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు రత్న ప్రభాకర్, ఫిజికల్ డైరెక్టర్ కెప్టెన్ వరప్రసాద్, గజేంద్ర బాబు, మల్లికార్జున్, రవి కుమార్, ఝన్సీ, జయ కాగడ తదితరులు పాల్గొన్నారు.

శ్యాంరావుకు మదర్ థెరిస్సా స్మారక అవార్డు



చార్మినార్: 20 ఏళ్లుగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ప్రముఖ సంఘ సేవకుడు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పార్టీ ఓబీసీ సెల్ గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు కాశమ్యోని శ్యాంరావు ముదిరాజ్‌ను మదర్ థెరిస్సా స్మారక అవార్డు–2023కు ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటీజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ తెలిపారు. 29న ఉదయం 10 గంటలకు బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో మదర్ థెరిస్సా జయంతి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాశ్, జస్టిస్ న్యాయమూర్తి బి.చంద్రకుమార్‌తో పాటు తెలంగాణ శాసనమండలి సభ్యులు బుగ్గారపు దయానంద్ పాల్గొని ప్రసంగిస్తారన్నారు.

ఘనంగా టప్పా మైసమ్మ బోనాలు



ఉత్సవాల్లో అమర్‌సింగ్ తదితరులు

గోల్కొండ: కార్వాన్‌లోని టప్పా మైసమ్మ ఆలయ బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన ఇటీవలే జరగడంతో అమ్మవారికి బోనాలు నిర్వహించామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ ఉత్సవాల్లో బీజేపీ కార్వాన్ నియోజకవర్గం ఇన్‌చార్జి అమర్‌సింగ్, బీజేపీ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షుడు సునీల్‌యాదవ్, టప్పా మైసమ్మ ఆలయ కమిటీ ప్రతినిధి సచిన్ కామ్లెకర్ పాల్గొన్నారు.

కార్వాన్ బీజేపీ టికెట్ ఇవ్వాలి



జియాగూడ: కార్వాన్ నియోజకవర్గంలో బీజేపీ సీనియర్ నాయకుడిగా 20 ఏళ్లుగా సేవలందిస్తున్న తనకు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్ కేటాయించాలని గోల్కొండ బీజేపీ డెయిరీ సెల్ కన్వీనర్ శివకుమార్‌యాదవ్ అన్నారు. సోమవారం గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు పాండుయాదవ్‌ను కలిసి బయోడేటా పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..జియాగూడ డివిజన్ అధ్యక్షుడిగా, బీజేవైఎం కార్యదర్శిగా, డివిజన్ కార్యదర్శిగా, గోల్కొండ జిల్లా డెయిరీ సెల్ కన్వీనర్‌గా సేవలందిస్తున్నానన్నారు. డివిజన్ బీజేపీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, రాజ్‌పోల్, నరేష్, సంతోష్ పాల్గొన్నారు.

అధునాతన పద్ధతిలో పార్కుల అభివృద్ధి



పంచతంత్ర పార్కును సందర్శిస్తున్న మున్సిపల్ మేయర్ మహేందర్‌గౌడ్



మున్సిపల్ మేయర్ మహేందర్‌గౌడ్ తదితరులు

బండ్లగూడ: ప్రజల సౌకర్యార్థం పార్కులను అధునాతన పద్ధతిలో అభివృద్ధి చేస్తున్నామని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ అన్నారు. సోమవారం 19వ డివిజన్‌లోని పంచతంత్ర పార్కును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పార్కులో నిర్వహించాల్సిన పనులపై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఉపయోగకరంగా ఉండేందుకు పార్కులను ఆధునీకరిస్తున్నామన్నారు. మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. పచ్చదనంతో పార్కులను ముస్తాబు చేస్తున్నట్లు వెల్లడించారు. వాకింగ్‌ట్రాక్, బెంచీలు, చిన్న పిల్లలకు ఆటవస్తువులు తదితర వాటిని ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు పార్కులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి



జలమండలి అధికారులతో కలిసి పర్యటిస్తున్న మున్సిపల్ మేయర్ మహేందర్‌గౌడ్

బండ్లగూడ: నూతన తాగునీటి పైపులైన్‌లను వేసి ప్రజల నీటి సమస్యను పరిష్కరిస్తామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ అన్నారు. సోమవారం కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్‌లో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ జీఎం రవీందర్‌రెడ్డితో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రజా ఇబ్బందులపై కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్‌లో పర్యటనలను నిర్వహిస్తున్నామన్నారు. సమస్యను బట్టి దశలవారీగా పరిష్కారాలు చూపిస్తున్నామన్నారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. నూతన తాగునీటి వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు సిద్ధం చేశామని త్వరలో పనులను ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. హెచ్ఎండీఏ ఏఈ ముక్రం అలీ తదితరులున్నారు.

ప్రత్యేక పూజలు

బండ్లగూడ: శ్రావణమాసం సందర్భంగా బండ్లగూడలోని మల్లన్న దేవాలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కార్పొరేషన్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ బోనాల సంబరాలు వైభవంగా నిర్వహించారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్, కార్పొరేటర్ లతాప్రేమ్‌గౌడ్, పద్మావతి, పెంటయ్యయాదవ్, శేఖర్‌బాబు, పాపయ్య, రఘురాజ్‌గౌడ్, హన్మంతు, మహేందర్, అజయ్‌కుమార్, శ్రీనివాస్, రాజు కాలనీ వాసులు పాల్గొన్నారు.

‘కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం’



టీపీసీసీ ఇన్‌చార్జి మాణిక్‌రావును సన్మానిస్తున్న భాస్కర్‌గౌడ్

రాజేంద్రనగర్: దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఒక్కటే మార్గమని రాష్ట్ర కార్యదర్శి ముద్దగౌనీ భాస్కర్‌గౌడ్ అన్నారు. గాంధీభవన్‌లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ గౌడ సంఘం చైర్మన్ కేశంనాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో టీపీసీసీ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ శంభుల శ్రీకాంత్‌గౌడ్, మల్లయ్య, సతీష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బండ్లగూడ: కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను నిర్వహిస్తున్నామని కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్‌లలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామన్నారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభిస్తారన్నారు. మొత్తం రూ.2.7 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 1,2,3,5,15 డివిజన్లలో ఈ పనులను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిష్కారం



లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద డ్రైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ గాంధీ తదితరులు

- రూ. 4 కోట్ల వ్యయంతో డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన
- ప్రభుత్వ విప్ ఆరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి: లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనున్నదని ప్రభుత్వ విప్ ఆరికెపూడి గాంధీ తెలిపారు. సోమవారం లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి రూ. 4 కోట్ల వ్యయంతో నిర్మించనున్న డ్రైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, మంజుల రఘునాథ్‌రెడ్డి, హమీద్ పటేల్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ... దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు వర్షం వస్తే ఇబ్బందులకు గురవుతున్నారని, ఇటీవల కురిసిన వర్షాలకు వారం రోజుల పాటు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడంతో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ వెంటనే డ్రైన్ నిర్మాణం కోసం రూ. కోట్లు మంజూరు చేశారన్నారు. ఇప్పటికే ఫ్లైఓవర్స్ నిర్మాణంలో పాల్గొనే ఇంజనీర్లతో లెవల్స్ వేయించామని, వరద సాఫీగా వెళ్లేలా నిర్మాణం చేస్తామన్నారు. జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు రెండు నెలలు ట్రాఫిక్‌ను మళ్లిస్తే పనులు పూర్తి చేస్తామన్నారని తెలిపారు. ఈ విషయంలో ట్రాఫిక్, పోలీసు అధికారులతో కూడ మాట్లాడుతున్నామన్నారు. అదే విధంగా లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద సమాంతరంగా మరో ఆర్‌యూబీ కానీ, రైల్ ఓవర్ బ్రిడ్జినైనా నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. కల్వరి టెంపుల్ వద్ద, జీహెచ్ఎంసీ శేరిలింగంపలి జోనల్ ఆఫీస్ రోడ్డులో పాపిరెడ్డి కాలనీ వద్ద ఫ్లైఓవర్ల నిర్మాణం చేయడం వలన ట్రాఫిక్ సాఫీగా సాగి ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. మాజీ కౌన్సిలర్లు వీరేశంగౌడ్, రఘుపతిరెడ్డి, లక్ష్మీనారాయణగౌడ్, మోహన్‌గౌడ్, సోందాస్, నాయకులు రఘునాథ్‌రెడ్డి, రాజుయాదవ్, ఉరిటి వెంకట్రావ్, రవీందర్‌గౌడ్, రాంబాబు, పద్మారావు, యాదగిరిగౌడ్, గోపాల్‌యాదవ్, జనార్దన్‌రెడ్డి, కవిత, గుడ్ల ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా..



కాడెం సుధాకర్

అత్తాపూర్: రాష్ట్రంలో బీజేపీ ఎదురులేని శక్తిగా ఉందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాడెం సుధాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అత్తాపూర్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కాడెం సుధాకర్‌ను బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమించారు. ఈ మేరకు సోమవారం ఆయన నియామకపత్రాన్ని అందుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేయాలన్నారు. బీసీలను గౌరవించే ఏకైక పార్టీ బీజేపీ అని అభిప్రాయపడ్డారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

కబ్జాలను అడ్డుకోవాలని తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న భాస్కర్‌రెడ్డి తదితరులు

శేరిలింగంపల్లి: సిద్ధిఖ్ నగర్‌లోని ప్రభుత్వ భూమిని కబ్జా కాకుండ చర్యలు తీసుకోవాలని జనం కోసం సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శేరిలింగంపల్లి తహసీల్దార్ శ్రీనివాసరావుకు సోమవారం వినతి పత్రం సమర్పించారు. గతంలో కాపాడిన సదరు ప్రభుత్వ భూమిని దళారుల అండతో తిరిగి కబ్జా అవుతుంటే రెవెన్యూ విభాగం ఏం చేస్తుందని ప్రశ్నించారు. కార్యక్రమంలో నేతలు చందు, దిలీప్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గచ్చిబౌలిలో గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్ ప్రారంభం



క్లినిక్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

గచ్చిబౌలి: అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్ 23వ శాఖను సోమవారం గచ్చిబౌలిలో ప్రారంభించారు. ఇది హెయిర్ రీగ్రోత్, స్కిన్ ట్రీట్‌మెంట్‌లో ప్రముఖ బ్రాండ్‌గా పేరుగాంచింది. ఈ క్లినిక్‌లో అత్యున్నతమైన సేవలను అందుబాటులోకి తెస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన నిమ్స్ ప్రొఫెసర్, హెచ్ఓడీ, జనరల్ మెడిసిన్, జెరియాట్రిక్స్ డాక్టర్ వై.సత్యనారాయణ సినీనటుడు రవివర్మతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బ్రాండ్ ఓనర్, మేనేజింగ్ డైరెక్టర్ శరన్‌వేల్‌జే, ఫ్రాంచైజీ యజమానులు హరిణ్యగౌని, శ్రీధర్ పురుషోత్తం, డాక్టర్ రాధికారెడ్డి యాదాటి పాల్గొన్నారు.

హెచ్‌సీయూ డిపోలో రక్షాబంధన్ వేడుకలు



రాయదుర్గం: రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని బ్రహ్మకుమారీస్ సంస్థ మహిళా ప్రతినిధులు ప్రముఖులను కలిసి రాఖీలు కట్టడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా సోమవారం గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ ఆర్టీసీ డిపోలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. డిపో మేనేజర్ మురళీధర్‌రెడ్డిని కలిసి రాఖీలను కట్టారు. అనంతరం బ్రహ్మకుమారీస్ సంస్థ మహిళా ప్రతినిధులు డీఎంతోపాటు ఇతర డిపో అధికారులు, ఉద్యోగులకు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

మరణిస్తూ నలుగురికి ప్రాణదానం

కిడ్నీలు, లివర్, లంగ్స్ దానం చేసిన కీర్తి శిల్పి కుటుంబ సభ్యులు



కీర్తి శిల్పి (ఫైల్)

గచ్చిబౌలి: రోడ్డు ప్రమాదంలో మరణించినా తన అవయవ దానంతో మరో నలుగురికి ప్రాణంపోసింది ఓ ఇల్లాలు. కొండాపూర్ శ్రీరాంనగర్ కాలనీలో నివాసం ఉండె ఇన్‌కం ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ కుమార్ భార్య కీర్తి శిల్పి(33) కొడుకుతో కలిసి షాపింగ్ కోసం బైక్‌పై బయలుదేరారు. బైక్ వెళుతుండగా అడ్డు వచ్చిన కుక్కను తప్పించబోయి కింద పడ్డారు. తండ్రీకొడుకులకు ఎలాంటి గాయాలు కాలేదు. కీర్తి శిల్పి తలకు బలమైన గాయం కావడంతో కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. నాలుగు రోజుల పాటు వైద్యులు ఆమెను రక్షించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఆదివారం కీర్తి శిల్పి బ్రెయిన్ డెడ్ అయ్యారు. దీంతో అవయవ దానంపై భర్త, కుటుంబ సభ్యులు, బంధువులకు అవయవదాన సమన్వయకర్తలు కౌన్సిలింగ్ చేశారు. కుటుంబ సభ్యులు అంగీకరించడంతో కీర్తి శిల్పి కిడ్నీలు, లివర్, ఊపిరితిత్తులను దానం చేశారు. చనిపోతూ నలుగురి జీవితాల్లో వెలుగు నింపినందుకు గర్వంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. జీవన్‌దాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రీన్ చానెల్ ద్వారా అవసరం ఉన్న చోటికి అవయవాలు తరలించామని జీవన్‌దాన్ కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రజలు సహకరిస్తేనే పరిసరాల పరిశుభ్రత



రోడ్డు పక్కన వ్యర్థాలను శుభ్రం చేయిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ: ప్రజలంతా సహకరించినప్పుడే పరిసరాల పరిశుభ్రత సాధ్యమవుతుందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. సోమవారం కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆయన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజూ పబ్లిక్ హెల్త్ వర్కర్స్(పీహెచ్‌డబ్ల్యూ)/ స్వీపర్స్ పరిసరాలను శుభ్రం చేస్తున్నారన్నారు. మెయిన్ రోడ్డు టిప్పుఖాన్ బ్రిడ్జి నుంచి టీఎస్‌పీఏ జంక్షన్ వరకు రోడ్లు శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రజలు ఖాళీ ప్రదేశాలు, రోడ్లకు ఇరువైపుల చెత్తను వేస్తే వారికి అపరాధ రుసుము విధించాలన్నారు. ప్రజలు చెత్తను ఓపెన్ పాయింట్లలో వేయకుండా ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. ఇంటి వద్దకు వచ్చే ఆటో రిక్షా కార్మికులకు చెత్తను అందించేలా ప్రజలకు సూచించాలన్నారు. ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పీఅండ్‌టీ కాలనీ సి–బ్లాక్‌లో తడి, పొడి చెత్త సేకరణను ఆయన పరిశీలించారు. మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రవి, శానిటరీ జవాన్లు లక్ష్మీనారాయణ, వెంకటేష్, మల్లేష్, రామాంజులు, రాము సిబ్బంది పాల్గొన్నారు.

రూ.25 లక్షలతో సీసీ రోడ్డు పనులు

మణికొండ: మున్సిపాలిటీ పరిధిలో అవసరమైన చోట రోడ్లను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికతో పనిచేస్తున్నామని నార్సింగి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జి.వెంకటేష్‌యాదవ్ అన్నారు. సోమవారం ఆయన 16వ వార్డు నార్సింగిలో రూ. 25లక్షలతో సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో నిధుల లభ్యతను బట్టి ప్రతి వార్డులో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు పెద్దపీట వేసి పనిచేస్తున్నామన్నారు. అన్ని వార్డులకు అవసరానికి తగినట్టుగా నిధులను కేటాయించి అభివృద్ధి చేస్తున్నామన్నారు.



సీసీరోడ్డు పనులను ప్రారంభించిన వైస్ చైర్మన్ వెంకటేష్‌యాదవ్

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న లాల్‌సింగ్

శంషాబాద్ రూరల్: నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ టికెట్‌ను ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు కేటాయించడంపై ఆ పార్టీ ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు నెనావత్ లాల్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాష్‌గౌడ్ నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్ధి దిశలో సాగుతుందన్నారు. నాయకులు రఘు, రాజు, రాందాస్, శ్రీను, గణేష్, రవి, ప్రసాద్, శశిధర్, మున్న, రతన్, రాజేందర్, శంకర్, శ్రీను, సుధాకర్, శ్రీకాంత్, రాహుల్, తదితరులున్నారు.

మహావీర్ కళాశాలలో ఓరియంటేషన్



మాట్లాడుతున్న సెక్రటరీ సంరెడ్డి సురేందర్‌రెడ్డి

అత్తాపూర్: విద్యార్థులు తమ లక్ష్యసాధనకు నిరంతరం కష్టపడి చదవాలని మహావీర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెక్రటరీ సంరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. కళాశాలలో మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమాన్ని సెమినార్‌హాల్‌లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంరెడ్డి సురేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 23 ఏళ్లుగా కళాశాల ఉన్నత ప్రమాణాలతో విద్యాబోధన అందిస్తూ.. నాక్–ఏ గుర్తింపు పొందిందన్నారు. విద్యార్థులు నిర్వహించిన పలు కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాశాల జాయింట్ సెక్రటరీ సంరెడ్డి ధనుంజయ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బీ.వీ.శంకర్‌రామ్, చైర్మన్ జయలక్ష్మి, హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మొండ్ర సంగీత

అత్తాపూర్: ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉంటూ.. వారి సమస్యలను తెలుసుకుంటున్నామని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మొండ్ర సంగీతాగౌరీశంకర్ అన్నారు. సోమవారం అత్తాపూర్ హనుమాన్‌నగర్‌లో సీసీరోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అత్తాపూర్ హనుమాన్‌నగర్ కాలనీలో సీసీరోడ్డు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు సుమారు రూ.6 లక్షలతో సీసీరోడ్డు పనులను చేపట్టామన్నారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకొస్తే దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, రాజు, అత్తాపూర్ బీజేపీ నాయకులు స్టార్ చిన్న, విజయరెడ్డి, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

పాత మిలటరీ క్వార్టర్స్ వారికి న్యాయం



ఎండీలైన్స్, పాత మిలట్రీ క్వార్టర్స్ వారితో ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: గోల్కొండ ఎండీ లైన్స్‌లోని నిజాం కాలం నాటి పాత మిలటరీ క్వార్టర్స్ అసలైన యజమానులకు మజ్లిస్ పార్టీ న్యాయం చేస్తుందని ఎమ్మెల్యే కౌసర్ అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో మిలటరీ క్వార్టర్స్‌ను వాటి యజమానులకు కేటాయించాలని జీవో జారీ చేశారు. అయితే తదనంతరం తెలంగాణ ఏర్పాటుతో ఆ జీఓ అమలుకాలేదు. అయితే మజ్లిస్ చొరవతో కొంత కాలంగా ఆ జీఓ అమలుకు తెలంగాణ ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంది. ఆర్డీఓ ఆధ్వర్యంలో గోల్కొండ ఎండీ లైన్స్‌లోని పాత మిలటరీ క్వార్టర్స్‌ను రెవెన్యూ వారు సర్వే చేసి రిపోర్టు కూడా సమర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాత మిలటరీ క్వాటర్స్ అసోసియేషన్ ప్రతినిధి బృందం సోమవారం ఎమ్మెల్యేను మెరాజ్ కాలనీలోని ఆయన కార్యాలయంలో కలిసింది. ఈ సందర్భంగా వారు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మజ్లిస్ పార్టీ ప్రజల వెన్నంటే ఉంటూ వారి సమస్యలపరిష్కారానికి కృషి చేస్తుందన్నారు.

కార్వాన్‌లో కాంగ్రెస్ టికెట్ కోసం పోటాపోటీ



పురకుల కృష్ణ



రఘుపాల్‌రెడ్డి

గోల్కొండ: కార్వాన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి కాంగ్రెస్ నాయకులు అప్పుడే పోటాపోటీగా రంగంలోకి దిగుతున్నారు. దేశంలో కాంగ్రెస్‌కు ఆదరణ పెరగడం, మరోవైపు రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ పవనాలు వీస్తుండడంతో పోటీకి కాంగ్రెస్ నాయకులు సై అంటున్నారు. ఇప్పటికే ఆరుగురు సీనియర్ నాయకులు టికెట్ కోసం పార్టీ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. మరికొందరు కూడా దరఖాస్తు చేసే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా ఈసారి బీఆర్ఎస్ తమ అభ్యర్థిని ప్రకటించింది. కాగా గతంలో పోటీ చేసిన టి.జీవన్ సింగ్‌ను కాకుండా ఈసారి జియాగూడ మాజీ కార్పొరేటర్ మిత్ర కృష్ణను బీఆర్ఎస్ పోటీకి దింపింది. మరోవైపు మజ్లిస్ పార్టీ చివరి నిమిషం వరకు తమ అభ్యర్థిని ప్రకటించే అవకాశం లేదు. అయినా సరే కాంగ్రెస్ టికెట్ కోసం ఆశావహులు ఇప్పటి నుంచే తమ ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటికే సీనియర్ నాయకులు పురకుల కృష్ణ, అప్సర్ యూసుఫ్‌జాహి, ఉస్మాన్ హాజీరి, వేణుగౌడ్‌తో పాటు ముంగి రఘుపాల్‌రెడ్డి తదితరులు దరఖాస్తు చేసుకున్నారు. టికెట్ తమకే వస్తుందని ఉస్మాన్‌హాజీరి, అప్సర్ యూసుఫ్ జాహి గట్టి నమ్మకంతో ఉన్నారు. మరోవైపు దరఖాస్తు చేసుకున్న ఇతరులు సైతం టికెట్ తమకే అంటూ చెప్పుకుంటున్నారు. అప్పుడే కార్వాన్‌లో కాంగ్రెస్ నాయకులు చాపకిందనీరులా తమతమ ప్రయత్నాలను ముమ్మరంగా చేసుకుంటున్నారు.

రాంరెడ్డికి సన్మానం



చాంద్రాయణగుట్ట: చాంద్రాయణగుట్ట నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డిని ఉప్పుగూడకు చెందిన నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. బాల్‌రెడ్డి, గందూర్ రామచంద్రం, వెంకటయ్య, మల్లేష్, హనుమంతరావు, పెద్దయ్య, కృష్ణ, హుస్సేన్, బాబు నాయక్ తదితరులు ఆయన నివాసంలో కలిసి సన్మానించారు.